


నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 27 ఆగస్టు 2025 పేజీలు 11

## చిన్నారులకు మట్టి వినాయక విగ్రహాలను

# అందజేసిన కలెక్టర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మట్టి గణపతి విగ్రాలను పూజించి,కాలుష్యాన్ని నివారించేందుకు మనందరంకల్సి కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పిలుపునిచ్చారు. మంగళవారం షేక్‌పేట్‌లోని వివేకానందకాలనీలో షేక్‌పేట్ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో వినాయక చతుర్థతి సందర్భంగా ఫ్రీ ఈకో ఫ్రెండ్లీ గణేష్ ఐడియల్స్ (మట్టి విగ్రహాలు)పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కాలుష్య ప్రభావాలు,సరస్సులు కాపాడుకోవడం,మన భవిష్యత్తును కాపాడుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణపై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు ఏక్కువగా చేపట్టి మార్పును తీసుకువచ్చేందుకు తగిన లక్ష్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతఅని, మట్టితో చేయబడిన ప్రతిమలను వినియోగించాలని ఆమె సూచించారు. బల్దియా ద్వారా ఒక లక్ష ,పొలుష్యన్ కంట్రోల్ బోర్డు ద్వారా మరో లక్ష మిగతా 2లో

# రాష్ట్రపతి, రాజ్ భవన్‌లను కట్టడి చేస్తున్న బిజెపి

- చట్టబద్ధ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్న బిజెపి
- అడగని 46 శాతం ఇస్తామంటున్న బిజెపి
- బిల్లులో ముస్లింల 10 శాతం రిజర్వేషన్లను నిరూపించాలి
- పార్లమెంటులో రిజర్వేషన్లను ప్రస్తావించని కేంద్ర మంత్రులు
- బీసీ మంత్రి బండి సంజయ్ సిగ్గుపడాలి
- మేధావుల, అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం పెట్టాలి
- రేవంత్ ప్రభుత్వం కాళ్లు చేతులు కట్టేసిన బిజెపి
- ఈనెల 28న బీసీ సంఘాల విస్తృత సమావేశం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీసీల 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు కాకుండా రాష్ట్రపతి, రాజ్ భవన్ లను బిజెపి ప్రభుత్వం అడ్డుకుంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్ని రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపి ఐదు నెలలు గడుస్తుందని అన్నారు. అయినా ఇప్పటికీ ఆమోదించకుండా కేంద్రం అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు ఉద్యమంపై భవిష్యత్ మిగతా 2లో



## మోండా డివిజన్‌ను

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్
- ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో మోండా డివిజన్ కు 2 కోట్ల 70 లక్షల అభివృద్ధి నిధులు విడుదల
- సోమవారం రోజున రెజిమెంటల్ బజార్ లో 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీమోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ లో సోమవారం 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయలతో సిమెంటు రహదారుల పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక లతో కలసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ చరిత్రలో రాష్ట్ర విభజనకు ముందుగానీ, తరువాత గాని ఈ స్థాయిలో నిధులు మంజూరు కాలేదని. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నా అభ్యర్థన మేరకు ప్రత్యేక చొరవ చూపించి అదనపు నిధులను కేటాయిస్తున్నారని. దీనిలో భాగంగా మోండా డివిజన్ లో సిమెంట్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర పనులకు 2 కోట్ల 70 లక్షల రూపాయల మిగతా 2లో

# గాందీనగర్ సౌత్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

- పై కాలనీల నుంచే డ్రైనేజీ విషయాన్ని వివరించిన కాలనీ వాసులు
- మురుగునీటితో నెల రోజులుగా ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికులు
- సమస్య పూర్తి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దేవిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాందీనగర్ సౌత్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్య విషయంపై మంగళవారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతం నుంచి వచ్చే డ్రైనేజీ నీరు కాలనీ అంతటా ప్రవహించి నెల రోజులుగా తీవ్ర అసౌకర్యం కల్గిస్తుందని, మొదట వర్షపు నీరని భావించి నిర్లక్ష్యం చేసినా ప్రస్తుతం దుర్వాసన, దోమల సమస్యలు పెరిగిపోతున్నాయని, వర్షాకాలం నేపధ్యంలో డెంగ్యూ, మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలించే ప్రమాదం ఉందని కాలనీ వాసులు తెలిపారు. డ్రైనేజీ నీటి సమస్య నుంచి తక్షణ ఉపశమనం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ ప్రాంతం నుంచి వచ్చే డ్రైనేజీని ట్రంక్ లైన్‌లో కలపకుండా మిగతా 2లో

సూర్య
www.suryaa.com

బుధవారం
27 ఆగస్టు 2025

# అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి





హైదరాబాద్ మేజర్ న్యూస్ : అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ (ఇండియా) ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా, ఎ.సి.సి.ఇ (ఇండియా) నేషనల్ జనరల్ సెక్రటరీగా కాశీరామ్ ఆడెపు , అలాగే హైదరాబాద్ సెంటర్ చైర్మన్‌గా జే. బీమ్ రావు ఎన్నికైనట్లు ప్రకటించారు. నేషనల్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన కాశీరామ్ ఆడెపు మాట్లాడుతూ: "ఈ బాధ్యత నాపై ఉంచిన నమ్మకాన్ని న్యాయంగా నిలబెట్టుకునేలా పనిచేస్తాను. దేశవ్యాప్తంగా సివిల్ ఇంజనీర్స్ వృత్తిపరమైన స్థాయిని మరింత పెంచే దిశగా కృషి చేస్తాను" అని అన్నారు హైదరాబాద్ సెంటర్ చైర్మన్‌గా ఎన్నికైన జే. బీమ్ రావు మాట్లాడుతూ "హైదరాబాద్ సెంటర్ అభివృద్ధి కోసం కొత్త కార్యక్రమాలను తీసుకువచ్చే సంకల్పంతో పనిచేస్తాను. యువ ఇంజనీర్స్ కు మార్గదర్శనం చేయడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం మా ప్రధాన లక్ష్యం అవుతుంది" అని తెలిపారు. ఇద్దరూ హైదరాబాద్‌కు చెందినవారే కావడంతో, సెంటర్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కొత్తగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మాదాపూర్ డివిజన్‌లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ఆదిత్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ మహమ్మద్ ఖాసీం, మహమ్మద్ మొయిజ్, సయ్యద్ రిజ్వాన్, మహమ్మద్ ఫజల్, డాక్టర్ నరేష్, మహ్మద్ ఆసిఫ్, వెంకటేష్, మహమ్మద్ అహ్మద్ కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# షిఫ్టింగ్ పద్ధతిలో బిహెచ్ఈఎల్ జూనియర్ కళాశాల

## ఇంటర్, డిగ్రీ కళాశాలలకు ఒకే భవనంలో తరగతులు

## చదువులపై శ్రద్ధ చూపలేక పోతున్న విద్యార్థులు ..... ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్



చందానగర్,మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి. శంకర్ సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహెచ్ఈఎల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1300 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా లోనే అత్యధిక విద్యార్థులు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల కాని ఈ కళాశాల సమస్యలకు నిలయంగా ఉన్నది. ఒకే భవనంలో ఇంటర్, డిగ్రీ తరగతులు షిఫ్టింగ్ పద్ధతిలో కొనసాగుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, జూనియర్ వారికి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు డిగ్రీ తరగతులు జరుగుతున్నాయి. ఇలా క్లాసులు ఉండటం ద్వారా మధ్యాహ్నం ఇంటర్ పూర్తి కావడంతో విద్యార్థులు తమ చదువులపై శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ఎక్కువగా పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకుంటారు వీటిపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాలలో ఉంటే విద్యార్థులు అన్ని రంగాల్లో ఆహ్లాదంగా ఉండటానికి ఆటలు పాటలు చదువుల్లో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుంది అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిగ్రీ కళాశాల ప్రత్యేకంగా భవనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్ లో దీని సాధన కోసం పోరాటం చేస్తామన్నారు.

# మట్టి గణపతులను పూజిద్దాం... మహాగణపతిని పూజిద్దాం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత నాలుగు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం "మట్టి గణపతులను పూజిద్దాం మహాగణపతిని పూజిద్దాం "అన్న నినాదంతో విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు శ్రీ చాముండేశ్వరి పీఠం ఆధ్వర్యంలో అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి స్వామి తెలిపారు. ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలల్లో పర్యావరణ అవగాహన సదస్సులు, మట్టి గణపతి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అంతర్జాతీయ పర్యావరణవేత్త సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాయుడు మాట్లాడుతు.. ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ మహా ఉద్యమంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించిందని చెప్పారు. ఖైరతాబాద్ భారీ గణపతి విగ్రహం వద్ద 2017 నుండి "మట్టి గణపతిలే ముద్దు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు" అన్న భారీ ర్యాలీని ఏర్పాటు చేసి ఖైరతాబాద్ ఉత్సవ సమితికి విజ్ఞప్తి చేయడం మూలంగా ఈరోజు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కార్యక్రమాలు మహాగణపతి విగ్రహాన్ని కూడా మట్టితోనే ఏర్పాటు చేయడంపై ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి అభినందనీయమన్నారు. దేశ, రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ గణపతి ఉత్సవాలలో ప్రతి ఒక్కరు ఆనందంగా పండుగ జరుపుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించా లన్నారు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల మూలంగా చెరువులు, నదులు, కుంటలు ,సరస్సులు, సముద్రాలు పూర్తిగా కలుషితం అయి, జీవవైవిధ్యం పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ జ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ వై అశోక్ కుమార్,రిజ్వాన్,ప్రమోద్ కుమార్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు మట్టి వినాయక విగ్రహాలను

# అందజేసిన కలెక్టర్



**మొదటి పేజి తరువాయి :** విగ్రహాలను అందించనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని 40కుపైగా బి.సి. సొసైటీలలోగల కుమ్మరిలు,శాలివాహనుల ఆధ్వర్యంలో జిల్లాలోని రైతు మార్కెట్లలో మట్టి విగ్రహాలను విక్రయం చేయడం జరుగుతుందని,జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాలనీలోని రహదారిని,చెరువును ప్రత్యేక పరిశీలించి,సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కాలనీ డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షులు పూస చరణ్‌కుమార్ మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఫోరంద్వారా ప్రజలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా విద్యార్థులకు, ప్రాంత వాసులకు వినాయక విగ్రహాలను అందజేసి, వినాయక చవితి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య, బి.సి. సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. ఆశన్న,కాలుష్య నియంత్రణ బోర్డు ఈ.ఈ. సురేష్, నిర్వాహకులు,ప్రాం తవాసులు,పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మోండా డివిజన్‌ను

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

**మొదటి పేజి తరువాయి :**నిధులు మంజూరయ్యాయని. ఆ నిధులలో నుంచి ఈరోజు 1 కోటి 7 లక్షల 50 వేల రూపాయలతో సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేశామని. మోండా డివిజన్ ను గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అభివృద్ధి విషయంలో అగ్రగామిగా నిలిపడమే కాకుండా ఆదర్శవంతంగా ఉండేందుకు కూడా నా వంతు కృషి ఎల్లవేళలా చేస్తానని. గణపతి నవరాత్రుల అనంతరం మోండా డివిజన్ లో ఒక వారం రోజులపాటు బస్తీలలో పాదయాత్ర నిర్వహించి బస్తీల సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకుని మరిన్ని అదనపు నిధులను తీసుకువచ్చి డివిజన్ ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని. అదనపు నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని. రెజిమెంటల్ బజార్ లోని గవర్నమెంట్ హై స్కూల్లో ఉన్న పిల్లలకు శనివారం రోజున స్కూల్ షూస్ అందజేస్తానని చెప్పారు. ఈ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు నాగేష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, టెంపుల్ కమిటీ చైర్మన్ లు అరవింద్ యాదవ్, గౌరీ శంకర్, కాంగ్రెస్ నాయకులు వెంకట్రాజు, శ్రీనాథ్, బాబురావు ముదిరాజ్, నంది కంటి రవి, బాబూరావు ,అజయ్ కుమార్,ధనలక్ష్మి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి, రాజ్ భవన్‌లను కట్టడి చేస్తున్న బిజెపి

**మొదటి పేజి తరువాయి :**కార్యాచరణ ప్రకటించడానికి ఈనెల 28న హైదరాబాద్ లో బీసీ సంఘాల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన రాష్ట్రపతి, గవర్నర్లను స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరితో అడ్డుకుంటుందని ఆరోపించారు. నాటి మండల్ నుండి నేటి బీసీ బిల్లు వరకు బిజెపి బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ఆమోదించకపోతే అతి త్వరలోనే బీహార్ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమికి బీసీలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు . ఈ సమావేశంలో బీసీ నాయకులు కులకచ్చర్ల శ్రీనివాస్, తాడికొండ విక్రం గౌడ్, కనకాల శ్యాంకుర్మ ,ఉప్పరి శేఖర్ సగర, గొడుగు మహేష్ యాదవ్, టీడీపీ శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ మేరు, అనిల్, జాజుల భాస్కర్ గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు

# గాందీనగర్ సౌత్‌లో పర్యటించిన ఎమ్మెల్యే

**మొదటి పేజి తరువాయి :**గుర్రంగూడ ఫారెస్ట్ గుండా కాలనీల్లోకి వదిలేయడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైనదన్నారు. తాత్కాలిక ఉపశమనం కోసం తెగిపోయిన కట్టను వెంటనే మరమ్మతు చేయాలని వెంట ఉన్న అధికారులను ఆదేశించారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత అసౌకర్యానికి చింతిస్తున్నామని, డ్రైనేజీ సమస్యల నుంచి పూర్తిగా విముక్తి కల్పించే బాధ్యత తనదేనని కానీ వాసులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, ఫారెస్ట్ అధికారి కస్నానాయక్, జిహెచ్ఎంసి అధికారులు సతీష్‌నాయక్, సుమన్‌గౌడ్, ముద్దగౌని సతీష్‌గౌడ్, అమర్ధ్యరెడ్డి, గాంధీనగర్ సౌత్ కాలనీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, హరిహరపురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య, సెక్రటరీ సందీప్‌రెడ్డి, వినూత్న ఎన్‌క్లేవ్ అధ్యక్షులు నరేన్‌రెడ్డి, లుంబిని ఎలైట్ అధ్యక్షులు సునిల్‌రెడ్డి, గాంధీనగర్ కాలనీ అధ్యక్షులు సామంతుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్డియోవాస్క్యులర్ వైద్య సమాజానికి గర్వకారణం

## డా.లోకేశ్వరరావు సజ్జ అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ, ఫెలోషిప్ సాధించారు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రముఖ కార్డియాక్ సర్జన్ డా.లోకేశ్వర రావు సజ్జ, ప్రతిష్ఠాత్మకమైన అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ, ఫెలోషిప్ కి ఎన్నికైన విషయం గర్వంగా తెలియజేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా కార్డియోవాస్క్యులర్ వైద్య రంగంలో అత్యున్నత గౌరవంగా భావించే ఈ ఫెలోషిప్, అత్యుత్తమ నైపుణ్యం,నాయకత్వం హృదయ ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసే కృషి చేసిన వైద్యులకు మాత్రమే లభిస్తుంది. ఈ గౌరవం డా.సజ్జ వ్యక్తిగత విజయమే కాకుండా భారతదేశంలోని కార్డియోవాస్క్యులర్ వైద్య సమాజానికి కూడా గర్వకారణం. ఎందుకంటే ఈ గౌరవాన్ని సాధించిన భారత వైద్యులు చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారు. ఈ గుర్తింపు ద్వారా డా.సజ్జ ప్రపంచం లోని ప్రముఖ కార్డియోవాస్క్యులర్ నిపుణుల సరసన చేరారు. ఆయన మూడు దశాబ్దాలకుపైగా వైద్య సేవలలో విశిష్ట అనుభవం కలిగిన ప్రముఖ హృదయ శస్త్రవైద్యులు. వేల సంఖ్యలో క్లిష్టమైన హృదయ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడమే కాకుండా శస్త్రచికిత్సా సాంకేతికత లో పలు కొత్త పద్ధతులు,రోగి భద్రత,వైద్య పరిశోధనలో అగ్రగామిగా ఉన్నారు. భారతదేశం లో కార్డియాక్ కేర్ నాణ్యతను మెరుగుపర్చడంలో ఆయన చేసిన కృషి భవిష్యత్ వైద్యులకు ప్రేరణగా నిలుస్తోంది.ఈ గౌరవంలో భాగంగా, డా. సజ్జ 2026 మార్చి 28%-%30 తేదీల్లో అమెరికా, న్యూఆర్లియన్స్‌లో జరగనున్న ఏసిసి వార్షిక శాస్త్రీయ సమావేశంలో అధికారికంగా ఫెలోషిప్ ప్రమాణ స్వీకారం చేస్తారు. అద్భుతమైన వైద్య నైపుణ్యం, కృషి హృదయ ఆరోగ్యంపై ఉన్న అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం.అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీ తరపున డా. లోకేశ్వరరావు సజ్జ కు హృదయపూర్వక శుభాకాంక్షలు

# అలకాపురిలో ఆకట్టుకున్న భాగవత సప్తాహం

### మంత్రముగ్దులను చేసిన బ్రహ్మశ్రీ భువనమోహన్ శర్మ ప్రవచనం

### ప్రవచన కర్త దంపతులను సత్కరించిన సాయి మందిరం ఆలయ కమిటి





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం అలకాపురి కాలనీలోని శ్రీ సాయి మందిరంలో ఈనెల 18వ తేదీ నుంచి 24వతేదీ వరకు భాగవత సప్తాహం కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రవచన కర్త బ్రహ్మ శ్రీ యనమండ్ర భువనమోహన్‌శర్మ తన ప్రవచనం చెప్పి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగిన ప్రవచన కార్యక్రమం భక్తి రసంగా జరిగింది. ఏడు రోజుల పాటు సాగిన సప్తాహ కార్యక్రమంలో చివరి రోజు బ్రహ్మ శ్రీ యనమండ్ర భువనమోహన్‌శర్మ దంపతులను ఆలయ కమిటి వారు ఘనంగా సత్కరించారు. కమిటి సభ్యులు పొత్తూరి గోపాలకృష్ణమూర్తి, కె.ఎల్.ఎన్. శర్మ, వీరేంద్ర లు పాల్గొన్న కార్యక్రమానికి సహకారము సీనియర్ రంగస్థల నటుడు మల్లాది వెంకటరమణ అందించారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణంను పరిరక్షిద్దాం

### పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్,: పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లో జలకన్య హెూటల్ వద్ద సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో వినాయకచవితి పర్వదినం ను పురస్కరించుకుని మట్టి వినాయకుల ప్రతిమలను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, జగన్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. మట్టి వినాయకుల పంపిణీ చేపడుతూ పర్యావారణ విషయంలో తమదైన పాత్ర పోషించడం పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండలాని, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కాలనీ వాసులు ప్రతి ఒక్కరు సమాజ హితం మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణంను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, మహేష్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాంచందర్, ఖలీమ్, మహేష్ కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన మనోహర్



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రాజీవ్‌నగర్‌లో జనతాపార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

**వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# గణేష్,బతుకమ్మల నిమజ్జనం ఏర్పాట్లు చేయాలని డీసీకి వినతి




చందానగర్,మేజర్ న్యూస్ : భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి ని కలిసి ఖాజాగూడలో పెద్ద చెరువు వద్ద సుందరి కరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఒక కోనేరు ఏర్పాటు చేసి గణేష్, బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లు చేయాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కైతాపురం జితేందర్, నక్క శివ కుమార్, కైలా రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ నాయకులు కౌలె జగన్నాథంకు రాష్ట్ర స్థాయి అవార్డు

### అవార్డు అందజేసి సత్కరించిన వేదాస్ అసోసియేషన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వేదాస్ అసోసియేషన్ తెలంగాణ వారు ఈనెల 24వ తేదీన తెలంగాన జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆద్యాపకులు, మేధావులు, ఉద్యమ కారులు, ప్రముఖులకు రాష్ట్ర అవార్డులు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సికింద్రాబాద్‌లోని విశ్వకర్మ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదంను నిర్వాహకులు ఆహ్వానించి అవార్డు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు నిర్వాహకులు వేదాస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సింగాజి సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తూముల నాగచారి, కోశాదికారి వడ్ల నర్సింహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పంచిన బిజెపి నాయకులు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పర్యావరణాన్ని కాపాడే మట్టి గణపతులతో గణపతి ఉత్సవాలను జరుపుకోవాలని బిజెపి నాయకులు అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని మేల్కోటి పార్కులో బిజెపి నాయకులు అభిషేక్ యాదవ్ , డివిజన్ నాయకులతో కలిసి మట్టి గణపతులను పంపిణీ చేశారు. దాదాపు 200 మట్టి గణపతులను వాకర్స్, డివిజన్ ప్రజలకు అందించారు. రంగురంగుల, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారుచేసిన గణపతుల వల్ల పర్యావరణం కలుషితం అవుతుందని అన్నారు. మట్టి గణపతులను పూజించి, ప్రకృతినీ కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువకులు, వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XJUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD.
O.S. No. 3409 of 2025

Between:
1. Sri Bende Vamshi Kiran, S/o. Sri Bende Dasharatha, Aged about: 44 years, Occ; Doctor, 2. Baby Nirvi Anaya Bende, D/o. Sri Bende Vamshi Kiran, Aged about: 7 years, Occ; Student, 3. Master Nihal Krish Bende, S/o. Sri Bende Vasmhi Kiran, Aged about: 4 years, Occ; Student,
All are R/o. H. No. 12-11-1511, Boudha Nagar, Warasiguda, Musheerabad Mandal, Hyderabad-500061 ..Plaintiffs
AND
1. The Tahsildar, Musheerabad Mandal, Hyderabad District, Hyderabad.
2. All Concerned … Defendants
To, Defendant No-2
To,
Whom so ever all concerned

Please take notice that the Plaintiffs herein has filed the above suit to declare the Plaintiffs as the legal heirs of deceased Dastari Deepthi who died on 13.05.2025 for legal status purpose only. The above Said case is posted to 22.09.2025 at 10.30 am. In the above Court, If anybody is having any claim or objection may approach this Hon'ble Court with valid documents, either in person or through an Advocate, failing which the case will be heard and decided on merits in your absence.

// By Order Of the Court //
MOOLA MURALI MOHAN,
Advocate
Office at 6-1-344/8, 2nd Floor, Padmarao Nagar, Secunderabad-500 025.9848238766

# జలమండలి ఉద్యోగులకు రూ .5 కోట్లు విడుదల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఐ ఎన్ టి యు సి హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు మొగుళ్ల రాజి రెడ్డి మంగళవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డి తో చేర్చించి వెంటనే ఓటి బకాయిలు మరియు పరిహారం రూ. 5 కోట్లు విడుదల చేయించి వినాయక చవితి పండగ కానుక ఇచ్చారు.దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న జలమండలి ఉద్యోగుల ఓటి బకాయిలు మరియు పరిహారం రూ. 5 కోట్లు జలమండలి యాజమాన్యం విడుదల చేసిందని ఐ ఎన్ టి యు సి హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా మొగుళ్ల రాజి రెడ్డి తెలిపారు. హైదరాబాద్ జలమండలి కార్యాలయంలో మంగళవారం జలమండలి డైరెక్టర్ (ఫైనాన్స్) పద్మావతి ఈ మేరకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సమక్షంలో 5 కోట్లు రూపాయల సర్కులర్ పత్రాన్ని మొగుళ్ల రాజి రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరణ పాటుపడుతుందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటూన్నారని అన్నారు. బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ జలమండలి ఉద్యోగులకు ప్రభుత్వం ఓటి బకాయిలు మరియు పరిహారం 5 కోట్లు విడుదల చేసి వినాయక చవితి పండగ కానుకగా బహుకరించిందని చెప్పారు. మొగుళ్ల రాజి రెడ్డి మాట్లాడుతూ ఐ ఎన్ టి యు సి హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి ట్రేడ్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పోరాటాలు, వినతి పత్రాల ఫలితంగానే జలమండలి యాజమాన్యం నిర్ణయం తీసుకొని బలాయిలను విడుదల చేసిందని గుర్తు చేసారు. జేఏసీ విజ్ఞాపన పత్రాలపై స్పందించిన ఎండి అశోక్ రెడ్డి ఫైనాన్స్ విభాగం అధికారులతో వెంటనే మాట్లాడి, జులై బకాయి ఉన్న ఓటీ అలవెన్సులను విడుదల చేయాలని ఆదేశించారని చెప్పారు. ఈ సందర్భంగా జలమండలి ఉద్యోగుల కష్టనష్టాలను గుర్తించి వారిని ఆదుకోవడానికి ముందుకువచ్చిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు తమ ఓటి వివరాలను ప్రతినెలా 10వ తేదీలోపు అందజేసినట్లైతే 15వ తేదీలోగా వారికీ ఓటి రుసుమును చెల్లించడం జరుగుతుందని మొగుళ్ల రాజి రెడ్డి తెలిపారు. ఐ ఎన్ టి యు సి ట్రేడ్ యూనియన్స్ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు జేఏసీ రాఘువేంద్ర రాజు, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, బి.దేవేందర్, సైద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, బి.జయ్ రాజ్, బి.మహేష్ బి. సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అలివేలుమంగ ప్రతిభ...!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : యువ గాయని అలివేలుమంగ తన పాటలతో అలరించారు.తొట్టి గ్యాంగ్ సంస్థ త్యాగరాయ గానసభలో గాయని రేణుక ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది.అలివేలు మంగ తొలిసారి వేదికపై తన పాటలతో అలరించారు.అలివేలు మంగనులైబ్రరీ రిటైర్డ్ లైబ్రెరియన్ వేదకళ అభినందించారు. –

## శ్రీకృష్ణ నగర్‌లో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

### సమస్యలపై స్థానికులతో మమేకం



జూబ్లీహిల్స్. మేజర్ న్యూస్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకి యూసుఫ్ గూడా డివిజన్లోని శ్రీకృష్ణ నగర్ బి %డ% సి బ్లాక్ లో పేర్కొన్న డ్రైనేజ్ వర్షాలతో బురదమయమైన రోడ్లన్నీ మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి, తక్షణమే జిహెచ్ఎంసి %డ% హైడ్రా సంయుక్తంగా వెంకటగిరి కేకే వైన్స్ ఎదురు వీధిలో నుంచి శ్రీకృష్ణ నగర్ కి వెళ్లే దారిలో యుద్ధ ప్రతిపాదన పైన తక్షణమే వీధిలని జెసిబి లతో, జిహెచ్ఎంసి, హైడ్రా వాహనాల ద్వారా బురదని తొలగించారు.

# కామ్రేడ్,బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారి వి. ప్రభాకర్ దశదిన కర్మ –సంతాప సభ





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ప్రాంతానికి చెందిన కామ్రేడ్,బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారి వి. ప్రభాకర్ దశదిన కర్మ –సంతాప సభ కార్యక్రమం సోమవారం మధ్యాహ్నాం కార్వాన్ జియాగూడ కమేళా ఇన్నర్ రోడ్డులోని కేసరి హనుమాన్ చౌరస్తాలోగల ఎస్.ఆర్. బ్యాంకెట్ హాల్‌లో దివంగత నేత వి. ప్రభాకర్ కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట వి. ప్రభాకర్ చిత్రపటానికి ఆయన కుమారుడు వి. క్రాంతి ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సి.పి.ఐ. రాష్ట్ర సభ్యులు బొమ్మగాని ప్రభాకర్‌గౌడ్,సి.పి.ఐ.రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగ్‌రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి. చంద్రమోహన్‌గౌడ్,సిటీ కౌన్సిల్ సభ్యులు నంద్యాల శ్రీనివాస్,నగర సభ్యులు రాజేందర్‌కుమార్, సి.పి.ఎం. నాయకుడు జాంగీర్ సాగర్‌తోపాటు వి. బిజ్జు లాల్, హెచ్. మున్నాసింగ్,రాములు,ప్రభాకర్ కుటుంబీకులు,పలువురు పార్టీ నేతలు, పార్టీ సానుభూతిపరులు,సి.పి.ఎం.పార్టీ నేతలు,వివిధ పార్టీల నేతలు,స్థానికులు,ఆత్మీయులు తరలివచ్చి, ప్రభాకర్ చిత్రపటంవద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ప్రసంగిస్తూ దివంగత నేత కామ్రేడ్ వి. ప్రభాకర్ నిరంతరం ప్రజా ఉధ్యమాల్లో నేరుగా పాల్గొని,ప్రజల,కార్మికుల సమస్యలపై పోరాటం చేశారని, 1969నుంచి పలు ఉధ్యమాల్లో ఎంతో కీలక పాత్రను పోషించారని వారు శ్లాఘించారు. కార్వాన్ నియోజకవర్గంనుంచి ఆయన పార్టీకి కార్యదర్శిగా, నగర కార్యవర్గ సభ్యులుగా తగిన బాధ్యతలు చేపట్టారు. తనకు అప్పగించిన బాధ్యతలను ఎంతో చిత్తశుద్ధిగా నిర్వహించి, పార్టీ దృష్టిలో, ప్రజల్లో ఎంతో పేరును సంపాదించుకున్నారు. వి.ప్రభాకర్ ప్రజా సమస్యలపై చేసి,పలుమార్లు జైలుకు వెళ్ళారని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సి.పి.ఐ. సీనియర్ నాయకుడు వాసం కుమార్ సభనుద్దేశించి మాట్లాడుతూ కామ్రేడ్ వి. ప్రభాకర్‌తో తనకు ఎంతో అవినాభావ సంబంధం ఉందని,ఆయనతోపాటు తానుసైతం పలు ప్రజా ఉధ్యమాల్లో నేరుగా పాల్గొన్నానని,స్థానిక సమస్యలపై,చేనేత కార్మికులకు జరుగుతున్న అన్యాయంపైకూడ రాజీలేని పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. ప్రధానంగా భూ పోరాటంమీద,కార్మికుల శ్రమదోపిడిమీద,భూకబ్జాదారులకు వ్యతిరేకంగా,రేషన్‌కార్డులకోసం,ఇళ్ళ పట్టాలకోసం, రోడ్లు,డ్రైనేజీ,కమ్యూనిటీహాల్,గ్రంథాలయం,వీధి లైట్లు,కార్వాన్ లో మూతపడ్డ ఆప్కో గోడౌన్‌మీ,ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులమీద, సమాన పనికి సమాన వేతనంకోసం కార్మికుల పక్షాన, బస్తీల్లోనెలకున్న స్థానిక సమస్యలమీద,ప్రభుత్వ,దేవాదాయ శాఖ భూముల కబ్జాలపై,కొన్ని ప్రజా ఉధ్యమాలపై సి.పి.ఎం. పార్టీ నేతలతోకల్సి సి.పి.ఐ. పార్టీ నేతలు తీవ్రంగా పోరాటం చేశారని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలోనే ఉంటూ,తామిద్దరం అప్పటి ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా ఉధ్యమాలు,ధర్నాలు,రాస్తారోకోలు,ప్రభుత్వ కార్యాలయాల ముట్టడివంటి పలు ఉధ్యమాలు చేపట్టి,ప్రజలకు అండగా నిలిచింది కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని ఆయన గుర్తు చేశారు. కార్వాన్‌లో రోడ్డు విస్తరణ,ప్రభుత్వ జూనియర్ కాలేజీమీద కొన్ని దశాబ్దాలుగా ప్రజా ఉధ్యమాలు,పోరాటాలు చేసినప్పటికి, అప్పటి ప్రజాప్రతినిధులు,ప్రభుత్వాలు పట్టించుకోకకోవడంవల్ల నేటికి కార్వాన్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీకి నోచుకోలేకపోయిందని,కార్వాన్ ప్రధాన రోడ్డు విస్తరణకుకూడ నోచుకోకపోవడం ఎంతో దురదృష్టకరమని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. కార్వాన్‌లో కమ్యూనిస్టు పార్టీ బలమైన శక్తిగా ఏదిగిందని,అందుకు స్థానిక ప్రజలు కమ్యూనిస్టు పార్టీపట్ల ఎంతో నమ్మకం,విశ్వాసం ఉంచారని ఆయన చెప్పారు. అనంతరం అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీగణేష్ చతుర్థి శుభ సందర్భంగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ( ఎస్ సి బి ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ మధుకర్ నాయక్ డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, త్రిమూర్తితో కలిసి, కంటోన్మెంట్ బోర్డు సిబ్బందికి మరియు ఎం ఈ పి ఎం ఏ గ్రూప్ సభ్యులకు పర్యావరణ అనుకూల గణేష్ విగ్రహాలను పంపిణీ చేయడం ద్వారా అర్థవంతమైన కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ ఆలోచనాత్మక చర్య పండుగ స్ఫూర్తిని జరుపుకోవడమే కాకుండా వేడుకల సమయంలో స్థిరమైన పదార్థాల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ స్పృహను కూడా ప్రోత్సహిస్తుంది.

# మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి, మేజర్‌న్యూస్ : క్రిస్టియన్ స్మశాన వాటిక ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంగా తీర్చిదిద్దడం జరిగిందని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ క్రిస్టియన్ స్మశాన వాటికలో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ స్మశాన వాటిక లో మొక్కలు నాటి వనమహోత్సవం హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని, స్మశాన వాటిక పచ్చని మణిహారం గా మారునుందని అన్నారు. కాలనీ లో ప్రధాన రహదారికి ఇరువైపుల అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. కాలనీ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని అన్నారు. మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీ ల వాసులకు



ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేశారు. ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటుతామని, ఔషధ గుణాలు గల మొక్కలు , పండ్ల జాతుల మొక్కలు నాటి ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షిస్తామని తెలిపారు. తెలంగాణ లో అడవుల శాతం పెరిగినది అని, లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి–వాటిని కాపాడాలి అని అన్నారు. మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణాధారం మొక్కలు అని అన్నారు. కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గుర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని కోరారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో యుబిడి డిప్యూటీ డైరక్టర్ దేవజా, మేనేజర్ శివ జ్యోతి, సూపర్వైజర్ నాగ రాణి, నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, మహేష్, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, రాంచందర్, ఖలీమ్, మహేష్, పాస్టర్లు ఇశ్రాయిల్, కోకిల శ్యాముల్, సత్యరాజు, ఫిలిప్, నాగభూషణం, శామ్యూల్, ముకేశ్, ఎలీషా, దాస్, దేవదాస్, డేవిడ్ రాజు, సతీష్ కుమార్, షాలేం రాజు, శ్రీనివాస్, జి.సుమన్, ఎం.సుమన్, న్యూటన్ బాబు, సిమోన్, విక్టర్ ఇమాన్యుల్, జోషెప్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు


రవీందర్ యాదవ్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలని గణనాథుడిని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తి శ్రద్ధలతో వినాయకుని ప్రార్థించి దేవ దేవుని అనుగ్రహం పొందాలని ఆయన తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు వినాయకుని పూజిస్తారని అన్నారు. వినాయక మండపాల వద్ద ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేయకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలతో వేడుకలు నిర్వహించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.


కార్పొరేటర్ మంజుల రఘున్ాథ్ రెడ్డ్

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తి శ్రద్ధలతో హిందువులు గణనాథుడిని ఆరాధిస్తారని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.


జగదీశ్వర్ గౌడ్

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా,బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తి శ్రద్ధలతో హిందువులు గణనాథున్ని ఆరాధిస్తారని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన,నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలతో వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని పేర్కొన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లివిరిసేలా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.


ఎమ్మెల్యే గాంధీ

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సకల శుభాలు కలగాలని, జీవితంలో విఘ్నాలు తొలగి పోయి విజయాలు సిద్ధించాలని ఆయన ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంతంగా, ఆనందంగా నిర్వహించుకోవాలని, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


కార్పొరేటర్ రాగం

వినాయక చవితి పండుగ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ డివిజన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తి శ్రద్ధలతో హిందువులు గణనాథున్ని ఆరాధిస్తారని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. జ్ఞానం, లక్ష్య సాధన, నైతిక విలువలు, ప్రకృతి పరిరక్షణ వంటి సుగుణాలను వినాయక చవితి పండుగ మనకు నేర్పుతుందని పేర్కొన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి ఆనందంతో వినాయక చవితి జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సఫిల్ గూడ బేబీ పాండ్‌ను సందర్శించిన మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి

### వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

### గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ ను మల్కాజిగిరి డిసిపి పద్మజారెడ్డి ఐపీఎస్ సందర్శించారు.కుషాయి గూడ ఏసిపి వెంకట్ రెడ్డితో కలిసి సఫిల్ గూడ చెరువులోని బేబి పాండ్ (విగ్రహాల నిమజ్జన కొలన్) ను ఆమె మంగళవారం సాయంత్రం పరిశీలించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఇక్కడ చేపట్టిన ఏర్పాట్లను ఆమె అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. క్రేన్, గజ ఈత గాళ్ళ ఏర్పాటు , భక్తులకు అవసరమైన నీటి వసతి, బారికేడింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వినాయక చవితి పురస్కరించుకుని గణేష్ నవరాత్రి ఉత్సవాలు నేటి నుంచి సెప్టెంబర్ 6 వరకు ఘనంగా జరగుతాయని తెలిపారు.ఈ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆమె కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలన్నా రు. అదే విధంగా గణేశ్ విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు తప్పని సరిగా పోలీసులు సూచించిన నిబంధనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహె చ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేశ్వర్, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా ఆర్కిటెక్చర్ విద్యార్థుల ఫేర్‌వెల్ వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రస్తుత నిర్మాణ రంగంలో ఆర్కిటెక్చర్ల పాత్ర ఎంతో కీలకంగా ఉందని జేఎన్ఐఏఎస్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. సురేష్ అన్నారు. బంజారాహిల్స్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్(జేఎన్ఐఏఎస్ ఎస్‌పీయూ) విద్యార్థుల ఫేర్‌వెల్ పార్టీ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఆర్కిటెక్చర్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆయన అన్నారు. 2020 బ్యాచ్‌కు చెందిన విద్యార్థినీ విద్యార్థులకు 2025 బ్యాచ్ విద్యార్థులు ఇచ్చిన వీడ్కోలు సమావేశం ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. అయిదేళ్ల పాటు కలిసిమెలిసి చదువుకున్న విద్యార్థులు ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్ఐఏఎస్ డైరెక్టర్ హర్షద్ షిండే, హెచ్‌వోడీ కె. సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



## సాని ఇండియా కొత్త ఎక్స్కవేటర్



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : దేశ అభివృద్ధి పథంలో భాగంగా సాని ఇండియా కొత్త త్రవ్వక యంత్రం ఎస్‌వై 35 యూ ప్రోను ఆవిష్కరించింది. భారత పరిస్థితులకు అనుగుణంగా రూపకల్పన చేసిన ఈ 3.5 టన్నుల యంత్రం తక్కువ ఇంధన వినియోగం, అధిక సామర్థ్యం, తక్కువ నిర్వహణ ఖర్చుతో ప్రత్యేకతను సంతరించుకుంది. ఆధునిక లోడ్ సెన్సింగ్ వ్యవస్థ, శక్తివంతమైన త్రవ్వక సామర్థ్యం, 5 వేల గంటల సేవా మద్దతుతో ఈ యంత్రం రైతు పనులు, భవన నిర్మాణం, మున్సిపల్ పనులు, రియల్ ఎస్టేట్, సాగునీటి ప్రాజెక్టులకు విస్తృతంగా ఉపయోగపడనుంది. సౌకర్యం దృష్ట్యా విస్తారమైన నిశ్శబ్ద క్యాబిన్, సౌకర్యవంతమైన సీటు, సంగీత సదుపాయం, సేఫ్టీ లైట్స్‌తో ఈ యంత్రం అందుబాటులోకి వచ్చింది. సాని ఇండియా ఎక్స్కవేటర్ విభాగం అధిపతి శశాంక్ పాండే మాట్లాడుతూ "భారత పరిస్థితులకు అనుగుణంగా, అధిక పనితీరు, విశ్వసనీయత, సౌకర్యాన్ని అందించే విధంగా ఈ యంత్రం రూపొందించబడింది. దేశ నిర్మాణంలో సాని తన పాత్రను మరింత బలపరుస్తుంది" అన్నారు.

## రాజకీయ కక్షతోనే ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్‌పై ఈడి దాడులు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ అధ్యక్షులు సౌరవ్ భరద్వాజ్ పై ఈడి దాడులు రాజకీయ కక్షతోనే జరిగాయని ఆప్ తెలంగాణ పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ధ్వజమెత్తారు. మంగళవారం లిబర్టీ ఆఫ్ రాష్ట్ర కార్యాలయంలో నేతలు బుర్రా రాములు గౌడ్, విజయ్ మల్లంగి, యమున గౌడ్, హేమ జిల్లోజు, జావీద్ షరీఫ్, శివాజీ, దర్శనం రమేష్, అజీమ్ బైగ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. సౌరభ్ భరద్వాజ్ పై వచ్చిన ఆరోపణలు , సోదాలు నిరాధారమైనవనీ అన్నారు. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ మోపుతున్న ప్రస్తుత అభియోగం, ఆయన ఆరోగ్య మంత్రిగా లేని కాలానికి సంబంధించినది. సత్యేంద్ర జైన్ ఆ సమయంలో ఢిల్లీ ఆరోగ్య మంత్రిగా ఉన్నారు. సత్యేంద్ర జైన్ కేసులో, ఆయనను 3 సంవత్సరాలు జైలులో ఉంచిన తర్వాత, సీబీఐ ఆయనకు ఎటువంటి ఆధారాలు లేనందున క్లీన్ చిట్ ఇచ్చిందని చెప్పారు. బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత 5,267 ఈడి,సిబిఐ కేసులు తమ వ్యతిరేకుల మీద మోపి బెదిరించి తన తన పార్టీ లో చేర్చుకుంటుందని ఆరోపించారు. బుర్రా రాములు గౌడ్ మాట్లాడుతూ సౌరభ్ భరద్వాజ్ పై ఈడీ దాడులు ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ఎందుకంటే ఢిల్లీ ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షునిగా సౌరబ్ భరద్వాజ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయన బిజెపి రేఖ గుప్తా ప్రభుత్వానికి నిద్రలేని రాత్రులు కల్పిస్తున్నట్లుగా చెప్పారు. తమను మమ్మల్ని జైళ్లకు పంపడం , వేధించడం బిజెపి తన విధానంగా అన్నారు.నకిలీ కేసును రూపొందించింది. ఆప్ మరియు దాని నాయకుల నిజాయితీ గురించి దేశ ప్రజలకు తెలుసు. ఇది పదే పదే నిరూపించబడుతోంది.సీబీఐ/ఈడీని ఉపయోగించి బిజెపి, మోడీ, అమిత్ షా మనపై (ఆప్) ఎన్ని ప్రయత్నాలు చేసినా. వారు మమ్మల్ని అణచివేయడంలో లేదా ఆపడంలో ఎప్పటికీ విజయం సాధించలేరు అని అన్నారు.

# చిన్నారుల వినూత్న సేవా కార్యక్రమం మట్టి గణపతుల పంపిణీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు చిన్నారులు ముందడుగు వేస్తున్నారు. నగరానికి చెందిన శ్రీనిధి స్కూల్ ఆరో తరగతి విద్యార్థి పుట్టా కేదార్ రామ్ ప్రతి సంవత్సరం తన జేబు ఖర్చుతో 50 మట్టి గణపతులను కొనుగోలు చేసి, వాటిని స్నేహితులు, పరిచయులకు పంపిణీ చేస్తూ వినూత్న సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో అతనికి అతని అక్క పుట్టా లిఖిత (8వ తరగతి, శ్రీనిధి స్కూల్) తోడ్పడుతోంది. మట్టి గణపతులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని చిన్న వయసులోనే ప్రజల్లో అవగాహన కల్పించాలనే సంకల్పంతో వీరు ముందుకు వస్తున్నారు. జేబు ఖర్చును పక్కన పెట్టి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలనే భావనతో ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. వీరికి ఇప్పటికే తెలంగాణ గవర్నర్, పలువురు మంత్రులు అభినందనలు తెలియజేశారు. సోషల్ మీడియాలో కూడా వీరి సేవా కార్యక్రమం ప్రశంసలు అందుకుంది. తల్లి, తండ్రుల ప్రేరణతో .. %ఈ వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ ఇళ్లలో, వీధుల్లో మట్టి గణపతులనే ప్రతిష్ఠించమని పుట్ట కేదార్ రామ్, లికిత విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్న వయసులోనే సేవా భావాన్ని పెంచుకొని సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ



చిన్నారులు, వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను వినియోగించమని పిలుపునిస్తూ ఈ పిల్లల సేవా చైతన్యం వెనుక తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన సామాజిక సేవకుడు పుట్టా రామకృష్ణ గత 15%-%20 ఏళ్లుగా నిరంతరం ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తండ్రి ప్రేరణతో పాటు తల్లి యొక్క విశేషమైన సహకారం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా ఉంది. చిన్న వయసులోనే సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం ద్వారా తెలుగు రాష్ట్రాల్లో అనేక మందికి ఈ కుటుంబం ఆదర్శంగా నిలుస్తోంది.

## న్యాయవాది శ్రీకాంత్‌పై దాడికి నిరసనగా నాంపల్లి క్రిమినల్ కోర్టులో న్యాయవాదుల విధుల బహిష్కరణ

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : న్యాయవాదిపై దాడి సంఘటన న్యాయవాద సమాజంలో తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. సోమవారం ఓ కేసు విచారణలో భాగంగా అడ్వకేట్ కమిషన్‌గా నియమితులైన కూకట్‌పల్లి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు న్యాయవాది తన్నీరు శ్రీకాంత్‌పై దాడి జరగడం కలకలం రేపింది. ఈ ఘటనను ఖండిస్తూ, నాంపల్లి క్రిమినల్ కోర్టుతో పాటు నగర వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై వరుస దాడులు జరుగుతుండడం వృత్తిని జటిలం చేస్తున్నాయని నాంపల్లి క్రిమినల్ కోర్టు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజ్ వర్ధన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఈ దాడులను అరికట్టడంలో విఫలమయ్యాయని విమర్శించిన ఆయన, లిలిన్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం న్యాయవాద సంరక్షణ చట్టం ను వెంటనే రూపొందించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. "న్యాయవాదులకు రక్షణ లేకపోతే సాధారణ ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది?" అని ప్రశ్నించారు. న్యాయవాదుల భద్రత కోసం అవసరమైతే రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులు భారీగా గుమికూడి



ప్రభుత్వంపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చంద్రమోహన్, మాజీ ప్రధాన కార్యదర్శులు శ్రీనాథ్ , కిరణ్ , న్యాయవాదులు నరేంద్రుల అమర్ గుప్త, సీనియర్ న్యాయవాది నాగేందర్, గంప వెంకటేశం, రఘు , కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు పట్లోల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కిన్ కేర్ రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయి

## మిస్ ఇండియా ఎర్త్ డాక్టర్ తేజస్విని మనోజ్ఞ




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ స్కిన్ కేర్ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మిస్ ఇండియా ఎర్త్ డాక్టర్ తేజస్విని మనోజ్ఞ తెలిపారు. టీ హబ్ వేదికగా దేశంలోని తొలిసారిగా వార్షిక స్కిన్ కేర్ అండ్ బ్యూటీ ఏఐ/ టెక్ సదస్సు స్కిన్ టెక్ ఏఐ 2025 నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సదస్సు థీమ్ అనేది స్కిన్ కేర్ రంగంలో భవిష్యత్‌కు మలుపుగా నిలుస్తుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు, డేటా వినియోగదారుల ఆధారంగా భవిష్యత్‌లో పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ స్కిన్ కేర్, బ్యూటీ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులపై చర్చించారు. అనంతరం దేశంలోనే తొలిసారిగా ఏర్పాటు చేసిన ఏఐ స్కిన్ స్కేర్ వెండింగ్ మిషన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎఫ్ సీఈవో సుశీల్ కుమార్, స్కిన్ కేర్ ప్రముఖులు నిజామ్ మహ్మద్, రామ్ చింతలపుడి, డాక్టర్ లక్ష్మి దివ్య, శశిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

### కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చిన లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో గ్రీన్ పార్క్ కాలనీ లో మంగళవారం మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో ఎల్బి నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పటేల్ పాల్గొన్నారు. కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి వినాయకులను స్వీకరించారు. మనందరం కలసి అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకుందామన్నారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :జీవనది ఫౌండేషన్ వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను విడుదల చేశారు మంత్రి కొండా సురేఖ మాట్లడుతూ పర్యావరణంలో బాగంగా మట్టి వినాయకులను పూజీంచి పర్యవరణాన్ని కాపాడలని ప్లాస్టిక్ రహిత సమాజన్ని నిర్మించాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇంటి లక్ష్మీ దుర్గ,శ్రీదేవి, ప్రగతి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించాలి : ఎర్రబెల్లి సతీష్ రావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్,: కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ ఏ.ఎస్ రాజు నగర్ కమిటీ హాల్ వద్ద పర్యావరణ పరిరక్షణలో భాగంగా నిర్వహించిన మట్టి వినాయక ప్రతిమల ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ రాజు అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.ఎల్ నర్సింహా రావు, కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రాథమిక పాఠశాలల ప్రీ-ప్రైమరీ విభాగాలలో ఇన్‌స్ట్రక్టర్లు-ఆయాల నియమానికి దరఖాస్తుల ఆహ్వానం-డి.ఈ.ఓ.

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ పరిధిలోగల 25 ప్రాథమిక పాఠశాలల ప్రీ-ప్రైమరీ విభాగాల్లో ఇన్‌స్ట్రక్టర్లు,ఆయాల నియమాకానికోసం అర్హులైన వారినుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి జారీ చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నియామకం పూర్తిగా తాత్కలికమని, గౌరవ వేతనం ఆధారంగా ఉంటుందని,పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన మార్గదర్శకాలు పూర్తిగా వర్తిస్తాయన్నారు. పూర్తి వివరాలకు,దరఖాస్తుకోసం తమ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని డి.ఈ.ఓ. తెలిపారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా గణేష్ చతుర్థి వేడుకలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకల్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు సంగీత, సాహిత్య, నృత్య ప్రదర్శన ద్వారా వినాయకుడి వృత్తాంతాన్ని తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల వ్యవస్థాపకులు శిరీష శంకర్ మాట్లాడుతూ రసాయనిక రంగులతో తయారు చేసిన గణపతి విగ్రహాల వల్ల జల కాలుష్యం, భూ కాలుష్యం అవుతుందని వాటిని పూజించకూడదని వాటి స్థానంలో మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలను పూజించాలని తెలియజేశారు.

## పీబీ సూర్యనగర్ కాలనీలో యుజీడీ పనులు ప్రారంభిస్తా

### : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పీబీ సూర్య నగర్ కాలనీలో గణేష్ నిమజ్జనం కార్యక్రమం తర్వాత అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభి స్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నా ల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. మంగళ వారం పిబి సూర్యనగర్ కాలనీ వాసులు, కార్పొరేటర్ ను కలిసి కాలనీలో గత రెండు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న అండర్ డ్రైనేజీ సమస్యల ను ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. అనంతరం జలమండలి జీఎం సునీల్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు అనిపెద్ది సాయిబాబు, పీబీ సూర్య నగర్ కాలనీవాసులు రామకృష్ణ, కరుణశ్రీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య-పరిశ్రమ భాగస్వామ్యంతోనే నైపుణ్యం సాధ్యం

## • గీతం ఫార్మసీ కార్యక్రమంలో నిపుణులు • ఆ సంస్థల మధ్య అంతరం తగ్గాలని సూచన



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఫార్మసీ నిపుణులను రూపొందించడంలో విద్యా-పరిశ్రమ భాగస్వామ్యాలు ఎంతో అవసరమని, వాటి మధ్య అంతరం తగ్గినప్పుడే నైపుణ్యం వెలికి వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. భారతీయ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్(ఐఎస్ సీఆర్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'ఫార్మకోవిజిలెన్స్(పీవీ)లో ఇటీవలి పరిణామాలు,కెరీర్ అవకాశాలు' అనే అంశంపై మంగళవారం పరిశ్రమ-విద్యా సంస్థల ముఖాముఖి నిర్వహించారు.జాతీయ ఫార్మకాలజీ దినోత్సవ వేడుకలలో భాగంగా, అభివృద్ధి చెందుతున్న ఫార్మకోవిజిలెన్స్ రంగం,దానిలో పెరుగుతున్న కెరీర్ సామర్థ్యాన్ని చర్చించడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చింది. సాంకేతిక ఆవిష్కరణలు, నియంత్రణ, నవీకరణలపై ఫార్మకోవిజిలెన్స్ (భారతదేశం) సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కందుల ప్రసంగించారు. ఫార్మకోవిజిలెన్స్ లో విశ్వవ్యాప్తం గా ఉన్న విభిన్న కెరీర్ అవకాశాలను ఓవియా మెడ్ సేఫ్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ జె.విజయ్ వెంకట్రామన్ వివరించారు. ఇండియన్ సొసైటీ ఫర్ క్లినికల్ రీసెర్చ్ (ఐఎస్ సీఆర్) యొక్క చొరవలను, క్లినికల్ పరిశోధనలో వృత్తిపరమైన అవకాశాలను ఐఎస్ సీఆర్ పీవీ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ బబితా కిరోడియన్ విశదీకరించారు. క్లినికల్ పరిశోధనలో ఉన్న కష్టనష్టాలు, కెరీర్ అవకాశాలను క్లినిసోల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ముజీబుద్దీన్ వివరించారు.తొలుత, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథులను ఆహ్వానించి, సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ ప్రియా సింఘా, డాక్టర్ పూజా మిట్టల్ ల వందన సమర్పణతో ముగిసింది. విద్యా సంస్థ, పరిశ్రమ మధ్య వారధిని బలోపేతం చేయడం, ఔషధ భద్రత, ఆరోగ్య సంరక్షణలో తదుపరితరం నాయకులకు మార్గనిర్దేశనం చేసిన ఈ కార్యక్రమం లో ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ విన్యాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ రాకేష్ బారిక్, డాక్టర్ భాస్కర్, బి.ఫార్మసీ, ఎం.ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ పార్క్ కాలనీలో వరద నీటి నిల్వకు చెక్

## నేరుగా చెరువులోకి వెళ్లే విధంగా నూతన పైపులైన్ ఏర్పాటు

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :గ్రీన్ పార్క్ కాలనీలో వర్షపు నీరు నిల్వకుంట నేరుగా చెరువులోకి వెళ్లే విధంగా పైప్ లైన్లు వేయించనున్నట్లు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. గ్రీన్ పార్క్ కాలనీ 30 ఫీట్ రోడ్లో నిర్మించిన ఎస్ ఎన్ డి పి నాలా క్యాచ్ ఫిట్ ల ద్వారా మురుగునీరు బయటికి వస్తుందని అవుట్లెట్ సరిగా లేకపోవడం వల్ల సమస్య ఉత్పన్నమవుతుందని జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయం ముందు గ్రీన్ పార్క్ కాలనీ సభ్యులు ధర్నా చేయడంతో ఇచ్చిన హామీ మేరకు మంగళవారం లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఇరిగేషన్, జిహెచ్ఎంసి, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ తో పాటు ఇతర అధికారులు కాలనీ సభ్యులు తో కలిసి సమస్యను పరిశీలించారు. మురుగునీరు రోడ్లపై నిలవకుండా రోడ్ నెంబర్ 17 మరియు 5 నుండి చెరువులోకి ప్రవహించే విధంగా పైప్ లైన్ లద్వారా వెళ్లే విధంగా ఇంజనీరింగ్ అధికారుల చే ఎస్టిమేషన్ వేయించి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. రోడ్ నెంబర్ 8లో నూతనంగా సిసి రోడ్డు నిర్మించుటకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. శానిటేషన్ సిబ్బందిని త్వరలో కేటాయించనున్నట్లు తెలిపారు. 30 ఫీట్ రోడ్లలో నీటి ప్రవాహమునకు ఆటంకంగా ఉన్న ర్యాంపులను తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులను జోనల్ కమిషనర్ ఆదేశించారు. కాలనీ సమస్యలపై



సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ కార్పొరేటర్ కు కాలనీ సంక్షేమ సంఘం పక్షాన అధ్యక్షుడు కొంగర జగన్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ ఈ కార్తీక్, టౌన్ ప్లానింగ్ ఏసీ పి ప్రతాప్ గౌడ్, కాలనీవాసులు బాల్ రెడ్డి,చంద్రగుప్త, వెంకట్ రెడ్డి, రామయ్య, అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం భావితరాలకు మంచి భవిష్యత్తునిద్దాం - శిరీష సత్తూర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ డివిజన్ ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ధరణి నగర్ లో గల సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మన పర్యావరణాన్ని కాపాడుకోవడం మనకు చాలా అవసరమని, కాలుష్య రహిత మట్టి వినాయకులను పూజిస్తూ మన పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం మన బాధ్యతని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీకాంత్ చారి, సాయి ప్రభాకర్, రమేష్, వివేక్, సమ్మారెడ్డి గారు, లహరి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ స్పృహను పెంపొందించిన ఎకో-గణేశ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: పర్యావరణ అనుకూల గణేశ విగ్రహ తయారీ కార్యక్రమాన్ని గీతం, హైదరాబాదులోని ఉమెన్ లీడర్స్ ఫోరం (డబ్ల్యూఎల్ఎఫ్) మంగళవారం నిర్వహించింది. కృత్రిమ రంగులు, రసాయనాలు లేకుండా సహజ పదార్థాలతో విగ్రహాలను తయారుచేసి తమ పర్యావరణ స్పృహను చాటుకున్నారు.అందుకు అవసరమైన బంక మట్టి, విత్తనాలను వారు విద్యార్థులకు అందజేశారు. సాంప్రదాయ పూజ తరువాత, ఈ విగ్రహాలను నివాస ప్రాంగణాలు లేదా తోటలలో నిమజ్జనం చేసేలా రూపొందించారు.ఈ కాలుష్య రహిత అభ్యాసం ,పర్యావరణాన్ని కూడా పెంపొందిస్తుంది. దీనికి సమాంతరంగా, రుద్రారంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కృతి, అన్వేషణ అనే గీతం విద్యార్థి విభాగాలు,పర్యావరణ హిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని చేపట్టాయి. రెండు కార్యక్రమాలలో వందేసి మంది చొప్పున విద్యార్థులు పాల్గొని, హరిత సందేశాన్ని మరింత వ్యాప్తి చేశారు. వినూత్న కార్యక్రమాన్ని సందేశాత్మకంగా చేపట్టిన విద్యార్థి బృందాల అధ్యక్షులు, సభ్యులను గీతం ఉన్నతాధికారులు ప్రశంసించారు.

# మట్టి గణపతిని అందుకున్న సినీ హీరో శ్రీకాంత్

### పర్యావరణ హితమైన మట్టి గణపతిని పూజిద్దాం
### సంప్రదాయ పూజ విధానాన్ని ఆచరిద్దాం
### - సినీ హీరో శ్రీకాంత్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పర్యావరణ హితమైన మట్టి గణపతిని పూజిద్దామని, సంప్రదాయ పూజ విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సినీ హీరో శ్రీకాంత్ పేర్కొన్నారు. మట్టి గణపతుల ప్రచారం లో భాగంగా మంగళవారం ఫిల్మ్ నగర్ లో శ్రీకాంత్ ఇంటికి వెళ్లి సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ ఆధ్వర్యం లో శ్రీకృష్ణ నగర్ శ్రీవాస్తవ యువజన సంఘం సభ్యులు సినీ హీరో శ్రీకాంత్ కి మట్టి గణపతి అందజేశారు. మట్టి గణపతి ఇంటికి రావడం చాలా సంతోషం గా ఉందని, గత 2-3 సంవత్సరాలుగా వినాయక మట్టి విగ్రహం అందుకున్నట్టు పేర్కొన్నారు. మట్టి గణపతి ప్రచారం పై అభిమందనలు. తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని, ఇది ఒక మంచి సేవా కార్యక్రమం. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సోషల్ వర్కర్ పుట్టా రామకృష్ణ, సూర్య రావు, బుజ్జి, రాజారావు, వెంకట్రావు, శ్రీనివాస్ రావు, సర్వరావు, రాజేష్, యతి రాజ్, మహేష్ , అయ్యప్ప, రాజా, నవీన్, సాయి, జగన్, కిరణ్, నిరంజన్రం, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించండి !!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పర్యావరణానికి హానికారం కాని మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ డివిజన్లోని సిద్ధంశెట్టి అపార్ట్మెంట్ వద్ద బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరరిక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఇటింటా మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార స్వామి, నవీన్ యాదవ్ తదితరలు పాల్గొన్నారు.

## శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది

### - శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్, : కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరారు. వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను హెచ్చరించారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని తెలిపారు. ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు.. ఉపయోగించుకున్నారని అన్నారు.. కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు జంతువులు వ్యర్థాలతో.. అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో. కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఈఈ రమేష్, డిఈ శంకర్... అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# వరద నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్,మేజర్ న్యూస్ : వరద నీటి కాలువ పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎనక్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ.1 కోటి 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న వరద నీటి కాలువ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా కోట్ల నిధులతో వరద నీటి కాలువ నిర్మాణం పనులను చేపడుతున్నామని అన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలని , వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనుల్లో జాప్యం లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం శరత్ రెడ్డి మేనేజర్ సునీత ,ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్ నవీన్,ఎలక్ట్రికల్ ఏఈ రవిచంద్ర మరియు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల ఏర్పాటు ఎన్విరాన్మెంట్ ఫ్రెండ్లీగా ఉంటుంది - జలంధర్ గౌడ్




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో బీ మంగళవారం సికింద్రాబాద్ సోమ సుందరం వీధిలో మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకులు, తులసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.... తులసి మొక్కలను, మట్టి వినాయకులను పంపిణీ చేస్తూ మక్తాల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్, సభ్యులు మంచి సందేశాన్ని అందిస్తున్నారని వారిని అభినందించారు. బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తగిన భద్రతను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జలంధర్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రస్తుతమున్న బిజీ లైఫ్ లో పర్యావరణం గురించి ఆలోచించే తీరిక ప్రజల్లో లేకుండా పోతుందని అందువల్లపర్యా వరణాన్ని కాపాడడానికి మట్టి గణపతుల పూజ ఓ మార్గమని అన్నారు. ప్రకృతి పరిరక్షణ కోసం మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 15 సంవత్స రాల నుండి ఉచిత మట్టి గణపతుల పంపిణీ చేస్తున్నామని, పిఓపి ద్వారా తయారు చేసే విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడడమే గాక జలాశయాలలో ఉండే చేపలు తదితర జలాచరులకు కూడా చేటు చేస్తుందని, వాటిని తిన్న మనుషులకు కూడా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని రక్షించడం మానవాళి బాధ్యతగా పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అశోక్, మహంకాళి ఏసిపి సైదయ్య, ఇన్స్ పెక్టర్ పరుశురాం, నర్సింగరావు, రామకృష్ణ, ఎస్సైలు, మక్తల ఫౌండేషన్ సభ్యులు నరసింహ చారి, సూర్య ప్రకాష్, వెంకటేష్, వేణు, ప్రకాష్, మధుసూదన్, భాస్కర్, సుబ్రహ్మణ్యం, పూర్ణచం దర్, శివకుమార్, రాజు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు




# మట్టి వినాయకుడిని పూజిద్దాం : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మట్టి వినా యకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ కోరారు. వినాయక చవితి సందర్భంగా 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ లో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో పాఠశాల మేనేజ్మెంట్ వారు మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి మట్టి గణపతులను విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను నెలకొల్పాలన్నారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

# మట్టి గణపతుల వితరణ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మేడ్చల్ శాఖ సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సూరారం కాలనీ, జై శ్రీరామ్ నగర్ లో ఉచిత మట్టి గణపతులను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్రజలకు సూచించారు. ఇప్పటికే చెరువులు, కుంటలు కాలుష్యంతో కలుషితం అయిపోతున్నాయని వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర కెమికల్స్ తో చేసిన గణపతులు పూజించి చెరువులో నిమజ్జనం చేయడం వలన జలం మరింత కలుషితమయ్యే ప్రమాదం నెలకొందన్నారు. దానికోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందరికి ఉచితంగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన సలహాదారులు సర్వేపల్లి రమేష్ కుమార్, సంఘ సభ్యులు గడ్డం రుచిత రాంబాబు, సుబ్రహ్మణ్యం స్వామి, హరి రాఘవేంద్ర, జగదీష్, కోటేశ్వరరావు, గడ్డం గోవర్ధన్ రావు, సూర్యనారాయణ, జైశ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ రాజెందర్ సిబ్బంది రాకేష్, కిరణ్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పోరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వినాయక చవితి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోని మెల్కోటి పార్క్ లో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. రంగులతో చేసిన మట్టి గణపతులతో పర్యావరణానికి హాని కలుగుతుందని తెలిపారు. మట్టి గణపతులను గొప్పగా పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, మహేష్, రాజేంద్రప్రసాద్, ప్రియరాజ్ జైస్వాల్, రమేష్, పూర్ణచందర్,అజర్, ముజ్జులాల, జైస్వాల్, సాయి, పురుషోత్తం, అభిషేక్ , వాకర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# యూనివర్సిటీల్లో డిజిటల్ ఆవిష్కరణలదే భవిష్యత్

**యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొ. సంజీవ్ సోనావాణే**

**ఘనంగా అంబేద్కర్ వర్సిటీ 44వ వ్యవస్థాపక దినోత్సవం,**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రోజు రోజుకూ మారుతున్న ఆధునిక సవాళ్ళను అధిగమిస్తూ సరికొత్త డిజిటల్ ఆవిష్కరణలతో దూరవిద్యా విధానం అభివృద్ధిలో పయనిస్తోందని యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ వి.సి. ప్రొ. సంజీవ్ సోనావాణే పేర్కొన్నారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నిర్వహించిన ఉత్సవాల్లో యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ, నాసిక్, (మహారాష్ట్ర) వైస్-ఛాన్సలర్ ప్రొ.సంజీవ్ సోనావాణే ముఖ్య అతిథిగా పాల్గొని"సార్వత్రిక దూరవిద్యలో కృత్రిమ మేథ ఆధారిత పరివర్తన"అనే అంశంపై స్మారకోప న్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,దేశంలో సార్వత్రిక దూరవిద్య విధానం ఒక కొత్త యుగంలోకి ప్రవేశించిందని, దీనిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆవశ్యకతను సంతరించుకుందని ప్రొన్నారు. ఈ ప్రక్రియలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, వాటిని ఎదుర్కోవడానికి అధ్యాపకులు నిరంతర అభ్యసన తోనే సాధ్యమని, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. నూతన అధ్యయనాలు, అవిష్కరణలు ఫలితాలను మెరుగుపరుస్తాయని వెల్లడించారు. జనరేటివ్ ఎఐ కంటెంట్ ఆధారితమైన ఆగ్మెంటెడ్, వర్చువల్ రియాలిటీ వంటి పరిజ్ఞానం కలిగిన టెక్నాలజీ ఆధారిత అధ్యయనాలు ప్రపంచవ్యాప్తంగా మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు. డిజిటల్ మౌళిక సదుపాయాల కొరత, సుశిక్షుతులైన బోధకుల లభ్యత వంటి సవాళ్లు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు ఎదుర్కొంటున్నాయని, వాటిని అధిగామించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ,దురవిద్యా వ్యవస్థలో నూతన ఆవిష్కరణలకు మార్గాలు వేస్తున్నామన్నారు. రాష్టంలోని ప్రతీ ఇంటికి దూరవిద్యను అందించడమే డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ లక్ష్యమని చెప్పారు. ఉద్యోగులను గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ఇతర శాఖలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. మహిళా సాధికారతకు వి-హబ్ తో ఒప్పందం, ఉపాధి ఆధారిత వేతనంతో విద్యను అందిస్తున్నామని చెప్పారు.చైనాలో పాఠశాల నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకు డిజిటలీకరణ జరిగిందని పేర్కొన్నారు. త్వరలో అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిజిటల్ రిసోర్స్ సెంటర్ ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లండించారు. దేశంలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల కుట్రతో సార్వత్రిక దూరవిద్యను సామాన్యులకు దూరం చేస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. గత 44 సంవత్సరాల్లో సాధించిన విజయాలను గర్వంగా చెప్పకుంటూనే, సమాజానికి మరింత సహాయకారిగా నిలిచేలా తమ బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. విద్యార్థి సేవల బలోపేతానికి కృషి చేస్తున్నామని, దూరవిధ్యలో అభ్యసించిన విద్యార్థులకు అన్ని అవకాశాలను అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి మాట్లాడుతూ కార్యక్రమ ఆవశ్యకతను, ముఖ్యఅతిథిని పరిచయం చేశారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎల్. విజయ కృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే అనువాదిని సంస్థతో జరిగిన అవగాహన మేరకు ఒప్పద పత్రాలను మార్చుకున్నారు. దేశీయంగా తయారు చేసిన టెక్నాలజీ మేరకు పని చేసే అనువాదిని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి అందించడాన్ని భావిస్తున్నట్లు ఆ సంస్థ సీఈఓ డా. బుద్దా చంద్ర శేఖర్ పేర్కొన్నారు. మైక్రో క్రెడెన్షియల్ కోర్సులను ప్రారంభించారు. ఈ కోర్సులకు టి. సుష్మనా రావు కో ఆర్డినేటర్ గా ఉన్నారు, ఆమె కోర్సుల ప్రాముఖ్యతను వివరించారు. ఆ తర్వాత సైన్సు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సెమినార్ పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు. ఇటీవల అకాడమిక్ ఇన్ సైట్స్ సంస్థ ప్రకటించిన దేశంలోని 10 బిజినెస్ స్కూల్స్ లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎం.బి. ఏ. (హాస్పిటల్, హెల్త్ కేర్ మేనేజ్మెంట్)గుర్తింపు సర్టిఫికేట్ ను ఆ విభాగ డీన్ ప్రొ. ఆనంద్ పవార్, విభాగ అధిపతి ప్రొ. రాబింద్రనాద్ సోలమన్ కు అందించారు. వీసీ ఘంటా చక్రపాణి సొంతంగా సేకరించుకున్న 1100ల పుస్తకాలను యూనివర్సిటీ లైబ్రరీకి అందిస్తూ ఆ పుస్తకాల వివరాలను లైబ్రరీ ఇంచార్జ్ ప్రొ. రజనీకి అందించారు. యూనివర్సిటీకి సరికోత్త ఎంబ్లెమ్ రూపొందించిన ప్రఖ్యాత ఆరిస్ట్ ఏలే లక్ష్మణ్, మరో ఆర్టిస్ట్ డా. గోనే లింగ రాజు లను ఘనంగా సత్కరించి క్యాష్ ప్రైజ్ అందించారు. కార్యక్రమం లో యశ్వంతరావు చవాన్ మహారాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ. వాయు నందన్, కృష్ణా యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొ.వెంకయ్య, ప్రొ. సుధా రాణి,ప్రొ. రాజశేకర్ రెడ్డి, ప్రొ. వెంకటయ్య, ప్రొ. కిరణ్మయి, ప్రొ. సోలమన్, ప్రొ. పల్లవీ కాబడే,ప్రొ. వడ్డాణం శ్రీనివాస్, ప్రొ. మాధురి , డా.ధర్మా నాయక్, ప్రొ. వెంకట రమణ, ప్రొ. బోజు శ్రీనివాస్, అన్ని విభాగాల అధిపతులు, డీన్స్, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకముందు విశ్వవిద్యాలయ 44వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి, దూర విద్యను దేశంలో మొదటగా ప్రవేశ పెట్టిన దూర విద్యా పితామహుడు ప్రొ. జి. రామ్ రెడ్డి చిత్ర పటానికి ముఖ్యఅతిథి ప్రొ సంజీవ్ సోనావాణే, వీసీ ప్రొ ఘంటా చక్రపాణి,డైరెక్టర్లు,డీన్లు,బోధన, బోధనేతర సిబ్బంది, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పుష్పాంజలి చేసి ఘనంగా నివాళులర్పించారు.

## మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక చవితి సందర్భంగా మంగళవారం మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బీఆ ర్ఎస్ నాయకులు మట్టి గణపతి ప్రతిమల ను పంపిణీ చేశారు. ఓల్డ్ సఫిల్ గూడ దర్గా, మెహదీ జంగ్ కాలనీలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ నేత భాగ్యానంద్ రావు, గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్, మౌలాలి డివి జన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, మల్కా జిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు జోగు శ్రీనివాస్, సీనియర్ నాయకులు గౌలీకర్ శైలేంధర్, మౌలాలి డివిజన్ జాయింట్ సెక్రటరీలు బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్ కుమార్ తదిత రులు హజరై ఆయా కాలనీల ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లా డుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుత వాతావరణంలో సంప్రదాయబద్దంగా ,మత సామరస్యతకు ప్రతీకగా జరుపుకోవా లని కోరుతూ మౌలాలి డివిజన్ ప్రజలకు, భక్తులకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజే కాలనీ సింగ్ , బీఆర్ఎస్ నాయకులు సాథిక్, కాశీనాథ్ యాదవ్, నవాబ్,బాల్ రెడ్డి, వలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్..



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికి ప్రత్యేకంగా రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రివర్యులు, జిల్లా ఇన్ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ వినాయక చవితి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితంలో విఘ్నాలు తొలగి అందరు సుఖ,సంతోషాలతో ఉండాలని,వినాయక ఉత్సవాలు జరిగే తొమ్మిది రోజులపాటు మండపాల్లో అత్యంత భక్తి,శ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక మండపాలవద్ద విద్యుత్ విషయంలో ప్రమాదాలు చోటుచేసుకుండా భక్తులు,నిర్వాహకులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని,నగరంలో వినాయక ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిగారి నాయకత్వంలో కొనసాగుతున్న సంక్షేమ,అభివృద్ధి మరింత ముందుకు సాగాలని ఆయన ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు.

# జ్వరాల సీజన్ వచ్చేసింది.. భద్రం

**• డెంగ్యూలోనూ తొలుత విరేచనాలు, ఆ పై జ్వరం • బయటి ఆహారం తీసుకోవద్దు.. మాస్కులు తప్పనిసరి, • కామినేని ఆస్పత్రి వైద్యుల సూచనలు**

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: శీతాకాలం రాక ముందే హైదరాబాద్ నగరంలో సీజనల్ జ్వరాలు ఎక్కువవుతున్నాయి. వర్షాలు వచ్చి, తగ్గిన తర్వాత ఉన్న పొడి వాతావరణంలో పలు రకాల వైరస్‌లు పెరిగి అనేక జ్వరాలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ, ఇన్ఫ్లూయెంజా, చికన్ గున్యా లాంటి జ్వరాలు ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వీటినుంచి నగరవాసులు తమను తాము కాపాడుకోవాలని.. వాటి లక్షణాలు గమనించుకుని జాగ్రత్త పడాలని నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన కామినేని ఆస్పత్రి జనరల్ మెడిసిన్ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఎం. స్వామి అన్నారు. మరో సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ జనరల్ ఫిజిషియన్లు డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొడ్డు, డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్‌లతో కలిసి... జ్వరాల సీజన్ వస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు."వర్షాలు వస్తూ, తగ్గుతూ ఉన్న ఈ తరుణంలో పలు రకాల జ్వరాలు ఎక్కువవుతున్నాయి. ముఖ్యంగా ఇన్ఫ్లూయెంజా, డెంగ్యూ, చికన్ గున్యా లాంటివి కనిపిస్తున్నాయి. వీటి లక్షణాలు కూడా ఇంతకుముందులా లేకుండా విభిన్నంగా కనిపించడం ఈసారి ప్రత్యేకత. డెంగ్యూలో మామూలుగా అయితే చేతులు, కాళ్ల నొప్పులు, ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి ఉంటాయి. కానీ, ఈ సీజన్‌లో వస్తున్నవాటిలో ముందుగా విరేచనాలు అవుతున్నాయి. ఒకటి రెండురోజుల తర్వాత జ్వరం వచ్చి అప్పుడు ప్లేట్‌లెట్లు పడిపోవడం లాంటివి కనిపిస్తున్నాయి. ఇన్ఫ్లూయెంజా కేసులు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. వారానికి కనీసం ఐదు కేసుల వరకు ఒక్క కామినేని ఆస్పత్రికే వస్తున్నాయి. అలాగే చికన్ గున్యా కేసులూ విజృంభిస్తున్నాయి. నగరంలో వాతావరణ మార్పులు, వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం లాంటివి ఈ జ్వరాల వ్యాప్తికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. దానికితోడు వాతావరణ కాలుష్యం విపరీతంగా పెరిగిపోవడంతో ఇప్పటికే ఎలర్జీలు లేదా సీఓపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) లాంటివి ఉన్న వారికి అయితే సమస్య చాలా తీవ్రంగా వస్తోంది. నగర ట్రాఫిక్‌లో ఒక్కసారి అలా బయటకు వెళ్లి వస్తే వెంటనే తీవ్రమైన దగ్గు,ఆయాసం లాంటివాటి తో వారు బాధపడుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు ఊపిరితిత్తుల సమస్య కూడా వారిని వేధిస్తోందని డాక్టర్ ఎం.స్వామి తెలిపారు. డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూ, ఈ సమస్యల న్నింటి నుంచి నగరవాసులు తమను తాము రక్షించుకోవాలి. అందుకు ముందుగా అసలు ఎలాంటి జ్వరం లేకముందే ఫ్లూ టీకాలు గానీ, క్వాడ్రలెంట్ టీకాలు (నాలుగు రకాల వైరస్‌లపై పోరాడేవి) గానీ తీసుకోవాలి. మామూలుగా అయితే వాటి సామర్థ్యం 6-8 నెలల పాటు పనిచేస్తుంది. కానీ, తగినన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఏడాది వరకు మళ్లీ టీకా తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా రద్దీ ప్రదేశాలకు వెళ్లడం మానుకోవాలి. ఇళ్లలోను, కార్యాలయాల్లోను ఎయిర్ ఫిల్టర్లు అమర్చుకోవడం మంచిది. రోజూ తప్పనిసరిగా ఆరేడు గ్లాసుల కాచి, చల్లార్చిన నీరు తాగాలి. నీరు బుడగలు వచ్చేవరకు కాచి, తర్వాత ఒక గంట చల్లార్చి వాటిని గాజు లేదా స్టీలు సీసాలో పోసుకుని తాగుతుండాలి. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వాడడం కూడా మానేయాలి. బయటి ఆహారం వీలైనంత వరకు మానుకోవాలి. ఇంట్లో వేడిగా చేసుకున్న, తాజా ఆహార పదార్థాలను మాత్రమే తినాలి. దానివల్ల గ్యాస్ట్రో ఎంటరైటిస్ రాకుండా ఉంటుంది. రద్దీ ప్రదేశాలకు వెళ్లడం వీలైనంత వరకు మానుకోవాలి. బయటకు వెళ్లినప్పుడు తప్పకుండా మాస్కు ధరించాలి. ఏమైనా తినేముందు చేతులు శుభ్రం చేసుకోవాలి" అని చెప్పారు. డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర, డాక్టర్ ప్రదీప్ కుమార్ పటేల్ మాట్లాడుతూ, "చాలామంది జ్వరం వచ్చినప్పుడు మొదటి రెండు మూడు రోజులు ఇంటివద్దే డోలో లాంటి టాబ్లెట్లు వేసుకుని తగ్గకపోతే అప్పుడు ఆస్పత్రికి వస్తున్నారు. దీనివల్ల తగిన పరీక్షలు చేయడానికి సమయం దాటిపోతుంది. అలా కాకుండా ఈ సీజన్‌లో వచ్చే జ్వరాలకు మాత్రం వీలైనంత వరకు వెంటనే వైద్యులను సంప్రదించాలి. అప్పుడు లక్షణాలు చూసి, అవసరమైన రక్తపరీక్షలు చేయించి వాటికి తగిన మందులు ఇవ్వడానికి వీలుంటుంది. డెంగ్యూ, చికన్ గున్యా, ఇన్ఫ్లూయెంజా లాంటి వేర్వేరు రకాల సమస్యలకు వేర్వేరుగా మందులు వాడాల్సి ఉంటుంది. ఈ జాగ్రత్తలు తీసుకుంటే నగర పౌరుల ఆరోగ్యం భద్రంగా ఉంటుంది" అని సూచించారు.



# గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

**తెలంగాణ ప్రజలు, ప్రత్యేకించి విశ్వకర్మలకు వినాయక చవితి శుభాకాంక్షలు**

**అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతొలి పూజలందుకునే గణనాధుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను యువత శాంతియత ంగా, భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ఆయన సూచించారు బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్లో సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాన్ని ఆయన సందర్శించి గణనాధుడి విగ్రహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా గణనాధుడి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కౌలె అభిషేక్, జనరల్ సెక్రటరీ కిరణ్చారి, కోశాధికారి కౌలె అమరేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ అనిల్రాజ్, జాయింట్ సెక్రటరీ కదారి కృష్ణల తదితరులను జగన్నాదం అభినందిస్తు ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని చెప్పారు. వినాయక చవితిని పురస్కరించుకొని జగన్నాదం ప్రజలకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రాయల్ ఆర్చిడ్ హెూటల్స్ జబల్పూర్లో కొత్త హెూటల్ ఒప్పందం



హైదరాబాద్ మేజర్ న్యూస్:ంరాయల్ ఆర్చిడ్ హెూటల్స్ లిమిటెడ్ మధ్య భారతదేశంలో తన స్థితిని బలపరుచుకుంటోంది. జబల్పూర్లో కొత్త రెజెంటా అతిథి గృహం ఏర్పాటుకు ట్రయంఫ్ దేవ్కాన్ అండ్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అతిథి గృహంలో 54 గదులు ఉంటాయి.వినోదం, వ్యాపార ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ అతిథి గృహంలో బహువిధ వంటకాల భోజనశాల, పానీయశాల, వ్యాయామశాల, స్నానశాల, ఈత కొలను వంటివి అందుబాటులో ఉంటాయి. అదనంగా, మూడు సభా మందిరాలు (7,000 చదరపు అడుగులు, 3,500 చదరపు అడుగులు, 3,500 చదరపు అడుగులు) మరియు 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు పచ్చిక మైదానాలు ఉండనున్నాయి. ఇవి పెళ్లి వేడుకలు, కార్యాలయ సమావేశాలు, సామాజిక వేడుకలు వంటి కార్యక్రమాలకు అనుకూలంగా ఉంటాయి.రైల్వే స్టేషను నుండి కేవలం 5 కిలోమీటర్లు, విమానాశ్రయం నుండి 18 కిలోమీటర్ల దూరంలో ఈ అతిథి గృహం ఉండటం ఒక ప్రధాన ప్రయోజనం.రాయల్ ఆర్చిడ్ అధ్యక్షుడు అర్జున్ బల్జీ మాట్లాడుతూ "జబల్పూర్ చారిత్రకంగా గొప్ప నగరం. అదే సమయంలో ఇది వ్యాపారపరంగా కూడా వేగంగా ఎదుగుతోంది. ఈ ప్రాజెక్టుతో ఆ అవకాశాన్ని వినియోగించుకోవడం మా లక్ష్యం" అన్నారు. జబల్పూర్ ఇప్పటికే ధూంధార్ జలపాతం, రాతి కొండలు వంటి పర్యాటక కేంద్రాలతో ప్రసిద్ధి చెందింది. ఇప్పుడు మౌలిక సదుపాయాలు, రహదారి అనుసంధానం, రక్షణ మరియు పరిపాలనా కేంద్రంగా ఎదగడం వల్ల అతిథి గృహాల కోసం డిమాండు పెరుగుతోంది. భాగస్వామి తవిందర్ గుజ్రాల్ మాట్లాడుతూ "రాయల్ ఆర్చిడ్తో కలసి రెజెంటా బ్రాండ్ను జబల్పూర్కు తీసుకురావడం మాకు గర్వకారణం. సౌకర్యం, విశ్వసనీయత, ఆతిథ్య సత్కారాన్ని కలిపిన ప్రాపర్టీని అందించాలనుకుంటున్నాం" అన్నారు.రాయల్ ఆర్చిడ్ రెజెంటా హెూటల్స్ గురించి ప్రస్తుతం దేశవ్యాప్తంగా 110 కంటే ఎక్కువ అతిథి గృహాలను నిర్వహిస్తున్న ఈ సంస్థ, నలుగురు నక్షత్రాల, ఐదు నక్షత్రాల హెూటల్స్తో పాటు పర్యాటక స్థలాల్లో విశ్రాంతి గృహాలను కూడా నడుపుతోంది.

# జ్యూట్ బ్యాగులు, మట్టి వినాయకులతో ఉత్సవాలు జరుపుకుందాం

**పర్యావరణ పరిరక్షణకు ముందుకు సాగుదాం**

**జ్యూట్ బ్యాగులు, మట్టి వినాయక ప్రతిమల పంపిణీలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ నార్త్ కాలనీలోని రోడ్ నెంబర్ 12 పార్క్లో 26వ తేదీ మంగళవారం ఉదయం వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పోగుల రాంబాబు సమక్షంలో వారి అసోసియేషన్ సభ్యులు ఈమని కృష్ణ ప్రోత్సాహంతో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వారి అసోసియేషన్కు సంబందించిన కాలనీ సభ్యులు, పారిశుద్య కార్మికులు, జలమండలి సిబ్బందికి, విద్యుత్ శాఖ సిబ్బందికి ఒక జ్యూట్ బ్యాగ్, మట్టి వినాయక ప్రతిమ, అనంత్ డైమండ్స్ వ్యాపార సంస్థ వారి వినాయక వ్రత కల్పం పుస్తకం ను దాదాపు 2 వందల మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని, కాలుష్య నివారణ కొరకు జ్యూట్ బ్యాగులను, మట్టి వినాయక ప్రతిమలను అందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి బాద్యతను గుర్తించి ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని, కాలుష్య నివారణకు వారి వంతు బాధ్యతగా వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు



రాజేందర్రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, మూర్తి, వేణుగోపాల్, కృష్ణ, రామనాథరెడ్డి, చక్రధర్, కోటేశ్వరయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు రాంబాబు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతు ఆ భగవంతుని ఆశీస్సులతో అందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక ఉత్సవాలను తగిన జాగ్రత్తలతో భక్తి శ్రద్దలతో, శాంతియుతంగా ఘనంగా జరుపుకోవాలని కోరారు.

# మదర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం - సామాజిక సేవలో పాల్గొందాం

**ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమంలో మదర్ తెరిసా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమదర్ తెరిసా 115వ జయంతిని పురస్కరించుకొని మదర్ తెరిసా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంర్ ఆధ్వర్యంలో మంగళవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్బంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జయమాల మాట్లాడుతూ అనాధలకు, పేద ప్రజలకు, వృద్దులకు సేవ చేయడంలోనే తమ జీవితాన్ని గడిపిన మదర్ తెరిసా స్ఫూర్తితో నేటి యువత సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు మదర్ తెరిసా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు చేపూరి శంకర్ మాట్లాడుతూ నిస్సాయులకు, నిరుపేదలకు ప్రేమ అమృతాన్ని పంచిన మానవతా మూర్తి విశ్వమాత మదర్ తెరిసా ఎంతో మంది కుష్టురోగులకు, ఎయిడ్స్ బాధితులకు గొప్ప సేవలు అందించారని గుర్తు చేశారు. ఆమె సేవలకు ఎంతో విశిష్టమైన నోబెల బహుమతి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ అనిల్, సొసైటీ సభ్యులు చేపూరి సునీత, సందీప్, చంద్రకాంత్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



అమీర్ పేట,మేజర్ న్యూస్: బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు ఎం. హన్మంత రావు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ నాయకుడు కట్ట సుదర్శన్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని మంగళవారం అమీర్పేట డివిజన్లో నిర్వహించారు.మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా ఈ మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.దేవస్థానం ఛైర్మన్ కొత్తపల్లి సాయిబాబా గౌడ్,ఈవో తమ్మినేని శేఖర్,అర్చకులు రంగాచార్యులు,సతీష్ లకు విగ్రహాలను అందజేశారు.ఆలయానికి వచ్చిన భక్తులు,స్థానిక ప్రజలకు ఈ మట్టి విగ్రహాలను పంపిణీ చేసి,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణ హితమైన విగ్రహాలను వాడాల్సిన ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాల అనంతరం జరిగే నిమజ్జనం వల్ల జల కాలుష్యం పెరుగుతుందని,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటిలోని జీవరాశులకు హాని జరుగుతుందని తెలిపారు.అందుకే మట్టితో చేసిన గణపతి విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చునని వారు అభిప్రాయపడ్డారు.ఈ చొరవ వల్ల రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు వనం శ్రీనివాస్,పోతరాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.




ఖైరతాబాద్ మేజర్ న్యూస్: ప్రీమియా అకాడమీ ఆధ్వర్యంలో ఆగస్టు 2025లో నిర్వహించిన నమూనా ఐక్యరాజ్యసమితి సమావేశం విజయవంతంగా ముగిసింది. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థి ప్రతినిధులు అంతర్జాతీయ సమస్యలపై లోతైన చర్చలు జరిపి, వాదన, చర్చా నైపుణ్యం, సమన్వయ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. రెండు రోజుల పాటు సాగిన ఈ సమావేశంలో నిరాయుధీకరణ, మానవ హక్కులు, ఆరోగ్య విధానం వంటి అంశాలపై వివిధ కమిటీల్లో చర్చలు జరిగాయి. ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథులు, అకాడమీ యాజమాన్యం, కార్యనిర్వాహక మండలి సభ్యులు హాజరయ్యారు.ముగింపు కార్యక్రమంలో ఉత్తమ ప్రతినిధి, విశిష్ట ప్రశంస, ప్రత్యేక ప్రస్తావన, ఉత్తమ వార్తా ప్రతినిధి వంటి బహుమతులు అందజేశారు. అదనంగా అత్యుత్తమ నిర్వహణ కమిటీకి ప్రత్యేక సన్మానం జరిగింది. వ్యవస్థాపకురాలు సిందూరి రెడ్డి మాట్లాడుతు "ఈ వేదిక విద్యార్థులకు నాయకత్వం, వినయం, సానుభూతి పెంపొందించే అమూల్యమైన అవకాశమిచ్చింది" అని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ తృప్తి రావు అభిప్రాయపడ్డారు "క్లిష్టమైన సమస్యల పరిష్కారంలో విద్యార్థులు చూపిన క్రమశిక్షణ ప్రశంసనీయం" అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ముగిసిన ఈ సమావేశం, యువతలో అంతర్జాతీయ దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, నాయకత్వ విలువలను పెంపొందించడంలో విశిష్టమైన స్థానం సంపాదించింది.



మూసాపేటలోని పంచశీల స్కూల్లో మంగళవారం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు వినాయకుడు, శివ పార్వతుల వేషధారణలో ఆకట్టుకున్నారు. శివ పార్వతులు వినాయకునికి ఆశీర్వాదం ఇవ్వడం ఆకట్టుకుంది. విద్యార్థులు పసుపు, మట్టితో తయారుచేసిన వివిధ ఆకృతులను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లే - రాజకీయాల్లో విజయానికి వ్యూహమే అసలు ఆయుధం

## పవర్ ప్లే పుస్తక ఆవిష్కరణలో మాజీ మంత్రి కే.టి. ఆర్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరాజకీయాల్లో విజయానికి వ్యూహం అత్యంత కీలకమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నగరంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో పవర్ ప్లే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ రాజకీయాలు కేవలం ప్రసంగాలు, ప్రచార యాత్రలతో మాత్రమే గెలవలేమని, ఒక నాయకుడు గెలవాలంటే సరైన వ్యూహం ఉండాలన్నారు. పార్టీ బలపడాలంటే క్రమశిక్షణ,ప్రణాళిక, నాయకత్వం అవసరమని, ఈ పుస్తకం ఆ మార్గదర్శనం ఇస్తుందనడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెందరో యువ నాయకులు ఈ పుస్తకం ద్వారా నేర్చుకొని విజయాలను సాధిస్తార నే నమ్మకం ఉందన్నారు ఈ సందర్భంగా పవర్ ప్లే పుస్తక రచయిత రమాకాంత్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నేను తెరవెనుక రాజకీయ వ్యూహకర్తగా అనేక మంది జాతీయ, రాష్ట్ర నాయకులతో కలిసి పని చేశానన్నారు. ఆ అనుభవం, సీనియర్ నాయకుల సూచనల, మేధావుల సలహాలను కలిపి ఈ పుస్తకం రాశానని తెలిపారు. ఇది రాజకీయ వ్యూహం, నాయకత్వం, ఎన్నికల ప్రచారంపై తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో ఒకే సారి వచ్చిన భారతదేశంలోని తొలి పుస్తకం అన్నారు బూత్ స్థాయి కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నాయకుడి వరకు, అలాగే వ్యూహకర్తగా ఎదగాలనుకునే వారికి ఇది తప్పనిసరిగా ఉపయోగపడుతుందన్నారు రాజకీయాల్లో తిరుగుతు చాలా మంది యువకులు డబ్బు, సమయం, శ్రమ ఖర్చు చేస్తున్నారని, కానీ సరైన దిశ లేక పోతే ఆ శ్రమ వృథా అవుతుందన్నారు అందుకే ఈ పుస్తకంలో ఒక కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి నాయకుడు తప్పని సరిగా నేర్చుకోవాల్సిన 70కి పైగా ముఖ్యమైన అంశాలను చేర్చానని తెలిపారు. వ్యూహకర్తగా వృత్తిని ఎంచుకోవాలనుకునే వారికి ఇది ఒక గైడ్ బుక్ లా పని చేస్తుందన్నారు తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో వీడియో కోర్స్ రూపంలో కూడా అందుబాటులో ఉందని, నా నమ్మకం ఒక్కటే సరైన వ్యూహం అంటే అర్ధ విజయమే. ఈ పుస్తకం, ఈ కోర్స్ యువత విజయానికి దాని చూపుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ప్రశాంత్‌రెడ్డి, టిఎస్‌ఆర్‌ఇడిసిఒ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సతీష్‌రెడ్డి పాల్గొని రచయిత రమాకాంత్‌ను అభినందించారు

# మట్టి గణపతులను పూజించండి.. సంతోషంగా ఉత్సవాలు జరుపుకోండి- మురళీగౌడ్



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. పర్యావరణ పరిక్షణకు తమ వంతు సహాకారం అందిస్తు ప్రతీ ఒక్కరు మట్టి గణపతులను పూజించడం అలాగే స్నేహపూరిత వాతావర్ణంలో ఉత్సవాలు పరుపుకోవాలని కాంగ్రేస్ పార్టీ నేత, జూబ్లీహిల్స్ నియజకరవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్ధి గుర్రం మురళీ గౌడ్ సూచించారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్‌హిల్స్ కూడలిలో ఆయన స్థానిక ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. అనంతరం మురళీ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం కాలుష్య నివారణకు పెద్ద పీట వేస్తు ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా శ్రేయస్సు కార్యక్రమాలలో మనమందరము అండగా ఉంటు ఈ ఉత్సవాల్లో మట్టి గణపతిని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల కల్పనకు కృషి చేయడం, ఎంతో కాలంగా పేద ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులను అందజేయడం లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి తోడుగా ఉంటు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బలాన్ని చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. స్నేహపూరిత వాతావర్ణంలో ఉత్సవాలను నిర్వహించుకొని సంతోషంగా ఉండాలని యువతకు సూచింస్తు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు కార్మికనగర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి మురళీ గౌడ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నేతలు వినోద్ కుమార్, మొహమ్మద్ గౌస్, రాగిణి, యాదయ్య, ఖాదర్, వినయ్, వెంకట్ రెడ్డి, కొండపల్లి రమేష్ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

### బోరబండను బంగారుబండగా అభివృద్ధి పరచడం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కార్పొరేషన్ చైయిర్ పర్సన్ బంద్రు శోభా రాణి

- మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్నాం - బాబా ఫసియుద్దీన్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ అభివృద్ధిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం కారణంగా ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. వారి సమస్యలు తెలసుకోవడానికి డివిజన్ పరిధి బస్తీలలో పర్యటించడం జరుగుతుందని రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైయిర్ పర్సన్ బంద్రు శోభారాణి తెలిపారు. ఈ మేరకు స్థానిక కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, సంబంధిత శాఖ అధికారులతో కలిసి శోభా రాణి బోరబండ డివిజన్ పరిధిలోని పెద్దమ్మ నగర్, అన్నానగర్ బస్తీలలో మంగళవారం పర్యటించారు. ప్రజలతో శోభా రాణి మాట్లాడుతూ మీ సమస్యలు తెలుసుకొని అవసరమైన అభివృద్ధి పనలు చేపట్టడానికి తెలంగాణ ప్రభుత్వం కార్యచరణ రూపొందిచడం జరిగింది. ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రతీ చోట అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇక్కడ సైతం అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి బోరబండను బంగారు బండగా మార్చడం ఒక్క కాంగ్రేస్ ప్రభుత్వంలోనే సాద్యపడుతుందని భరోసా ఇస్తు రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తు అభ్యర్ధి విజయానికి తామంతా సహాకారం అందించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. బాబా మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యలకు త్వరతగతిన పరిష్కారం లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ సర్కిల్ 19 డిప్యూటీ కమీషనర్ రజినీ కాంత్ రెడ్డి, ఏఈ భరత్, అధికారులు శివ, చందు, విద్యుత్ శాఖ అధికారులు రంజిత్, వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, బోరబండ డివిజన్ కాంగ్రేస్ పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సొసైటీ కమిటీ సభ్యులను తొలగించాలి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. ఎన్ఆర్ఆర్ పురం (నూకల రాంచందర్ రెడ్డి పురం) సొసైటీ కమిటీలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న సభ్యులనే వెంటనే తొలగించాలని సొసైటీ కమిటీ మాజీ సభ్యుల డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న తుర్రేబాజ్ ఖాన్ ఫంక్షన్ మాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ అధ్యక్ష్యులు సత్తార్ మాట్లాడుతూ నాలుగవ తరగతిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు 1976లో ఎన్ఆర్ఆర్ పురం కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి పేరుతో ఆ నాటి ప్రభుత్వం 1807 ప్లాట్లు కేటాయించింది. ఇందులో 1407 నివాసాలు కాగ 400 వరకు ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. అనంతరం తమ అవసరాల మేరకు కొందరు విక్రయించడం విషయం తెలుసుకొని ఇండ్లు కొన్న వారిని థర్డ్ పార్టి జాబితాలో చేర్చాము. అలా కొన్న వారు సొసైటి సభ్యులుగా, ఎన్నికల్లో ఓటర్‌గా ఉండడం నిబంధనలకు విరుద్ధం. ఈ విషయంపై 2003 సంవత్సరంలో సంబంధిత శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ రోజు ఉన్న పరిస్థితిలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కారణంగా నేటికి 50 శాతం ఇతరులు సొసైటి నివాసాలు కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగి అమ్ముకుంటన్న ఇంటిని తమ సహచరునికి తప్ప ఇతర వ్యాపారం చేసే వారికి విక్రహించడం లాంటి సంఘటనలు మా కు తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఉండాల్సిన కమిటీలో గత సంవత్సరం ఎంపిక అయిన సొసైటి కమిటీ సభ్యులలో 7 మంది ప్రభుత్వ ఉద్యోగులు కాదు వారిని వెంటనే తొలంగించే విధంగా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు త్వరలో హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత శాఖ మంత్రికి ఇక్కడి పరిస్థితిని వివరించి సమస్య పరిష్కారానికి కోరుతూ వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి కమిటీ గత సభ్యులు మల్లయ్య, సత్తార్, ఖాదర్ సిద్దిఖి, హనుమంత్ రావు, రమేష్ , సత్యనారాయణ దితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పంపిణీ చేసిన నర్సింగ్ యాదవ్



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధి మహంకాళి నగర్ లో పర్యావరణ పరిరక్షణ ను దృష్టిలో ఉంచుకుని బిజెపి రాష్ట్ర ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ ఆల్విన్ కాలనీ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ మంగళవారం మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు యాదవ్ , విష్ణు, నరసింహారెడ్డి, రఘు, జ్యోతి, స్థానిక వాసులు పాల్గొన్నారు.

## లోగోను ఆవిష్కరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 26 : కోహినూర్ థియేటర్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15, 16 , 17 తేదీలలో రవీంద్రభారతి, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జాతీయ నాటకోత్సవాలకు సంబంధించిన లోగో, పోస్టర్స్, బ్రోచర్లను తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రచయిత డాక్టర్ అందె శ్రీ , భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజాలతో కలిసి రవీంద్రభారతి లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మూడు రోజుల పాటు నిర్వహించే నాటక మహోత్సవంలో జాతీయ, రాష్ట్ర స్థాయి తెలంగాణ రంగస్థల సాంస్కృతిక సంపదను ఒకే వేదికపైకి తీసుకురావడమే కాకుండా తెలంగాణ జానపద కళలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక ప్రాధాన్యతను కల్పించనున్నట్లు తెలిపారు. జాతీయ నాటకోత్సవాలలో వైవిధ్యభరితమైన నాటక ప్రదర్శనలతో పాటు వివిధ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, తెలంగాణ జానపద కళా ప్రదర్శనలు, ఎగ్జిబిషన్లు, స్టాల్స్ ప్రదర్శనలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ప్రేక్షకులు, విద్యార్థులు, వృత్తి నిపుణులు అందరికీ ఒక అద్భుత అనుభవం కలుగుతుందన్నారు. క్రియేటివ్ థియేటర్ వ్యవస్థాపకుడు అజయ్ మంకెనపల్లి మాట్లాడుతూ.. థియేటర్ ఫెస్టివల్‌లో అద్భుతమైన నాటక ప్రదర్శనలు, వర్క్ షాప్స్, ఇంట్రాక్టివ్ సెషన్స్ లో కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

### అమరావతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండులోని అమరావతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫర్ ఈకో ఫ్రెండ్లీ వారి సహకారంతో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరావతి విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ డివిజన్ పోలీస్, రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి మంగళవారం వినాయక మట్టి విగ్రహాలను డిసిపి ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఎల్బీనగర్ ఏసీపీ ఏ.కృష్ణయ్య, వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులు నరేష్ ప్రజాపతి, డివిజన్ ఇన్స్ పెక్టర్లు, ఎస్సై లు పాల్గొన్నారు.